

రమణయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు, ఉద్యోగులు

జిల్లా ఖజానా అధికారిగా రమణయ్య

ఒంగోలు కలెక్టరేట్: జిల్లా ఖజానా, లెక్కల అధికారిగా జి.రమణయ్య మంగళవారం స్థానిక దక్షిణ బైపాస్‌లోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుతం అనంతపురం జిల్లా ఖజానా అధికారిగా విధులు నిర్వహిస్తుండగా.. తాజాగా ప్రకాశం జిల్లా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు కార్యాలయంతో పాటు.. జిల్లాలోని పలువురు అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell:97011 12824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell:91770 04831

వేలం ప్రకటన

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

EP NO 72/2022 In Dispute No: 60/2018.

Between: M/s వెంకట తిరుమల చిట్ ఫండ్ ప్రై లిమిటెడ్, నరసరావుపేట - DHR

వర్సెస్

బెజవాడ సుశీల మరియు ఇతరులు - JDRs

ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి ఇందలి - JDR1 అయిన బెజవాడ సుశీల గారికి చెంది ఉన్నది. ఇందలి DHRకు రావలసిన డిక్రీ బాకీలు వసూలు నిమిత్తం పై కోర్టువారి ఎదుట E.P దాఖలు చేయగా E.P Warrant సొమ్మును రాబట్టుకొనుటకు ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని 08-10-2026వ తేదీన ఉదయం గం॥ 10-30 ని॥కు పై కోర్టువారి ఎదుట బహిరంగ వేలం జరుగునని తెలియజేయటమైనది. కావున కావలసినవారు 08-10-2026వ తేదిన పై కోర్టువారి ఎదుట జరుగు బహిరంగ వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్: Property Situated in ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, టంగుటూరు మండలం, కాకుటూరివారి పాలెం పంచాయితి లిమిట్స్, టంగుటూరు సర్వేనెం 529, డోర్ నెం 5-67/A an extent of Ac 0.53.23 cents site including constructed land an extent of 755.5 sq.yards RCC Residential building roof 346 Sq.Feet and Tobacco Godowns and two tobacco Barns roof 225 Sq.foot (571 Sq.Feet roof built) bounded by: తూర్పు: పంచాయితి రోడ్డు, దక్షిణం: బెజవాడ సుబ్బయ్య and JDRS. పడమర: పర్రె చక్రయ్య స్థలం, ఉత్తరం: బెజవాడ సుశీల స్థలం మరియు కోటేశ్వరరావు స్థలం. పై షెడ్యూల్ ఆస్తి ఎవరికి అన్యాక్రాంతములు లేవు. Property covered and saledeed Document No: 367/2001. వేలం తేదీ: 08–10–2026.

DHR విలువ: Rs. 10,00,000-00,
అమీన విలువ: Rs. 1,50,00,000-00,
మార్కెట్ విలువ: Rs.37,39,550-00.

ఇట్లు, DHR తరపు న్యాయవాదులు, ముత్తవరపు వెంకటేశ్వర్లు చౌదరి, నర్సరావుపేట, Sk. జాకీర్ హుస్సేన్, ఒంగోలు. సెల్: 8008771919.

ANDHRA PRADESH SAMAGRA SHIKSHA, PRAKASAM DISTRICT

"e-Procurement Tender Notice"

Tenders invited from contractors for NIT no: 01 to 10/EE/APSS/PKSM/2026, Start date: 25-09-2026 at 7.00 P.M.

Last date for receipt of tenders : 30-09-2026 up to 4.00 P.M

NOTE:-

1. Details can be viewed at https://tender.eprocurement.gov.in or contact in person at the Office of the E.E, AP SS, Prakasam District.
2. Changes/amendment if any will only be communicated through above e-procurement platform.

Cell:- 9573821567

Sd/- Executive Engineer, APSS, Prakasam District.

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం ఒంగోలు. — బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న వ్యక్తులకు తెలియజేయునదేమనగా పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, వారు తమ రుణ ఖాతాలకు సంబంధించిన బకాయి మొత్తమును చెల్లించడంలో విఫలమయ్యారు. కావున వారు తమ బకాయి మొత్తము మరియు ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించి తనఖా ఉంచబడిన ఆభరణములను తేది.23.10.2026 లోపు విడిపించుకోవలసినదిగా కోరడమైనది. ఒకవేళ వారు అలా చేయని యెడల బ్యాంక్ నిబంధనల ప్రకారం ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ యొక్క సంపూర్ణ విచక్షణ మేరకు సదరు ఆభరణములను ఋణగ్రహీత ఖర్చుతో బ్యాంక్ బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును.

క్ర.సం	లోన్ యొక్క తేది	లోన్ నెంబర్	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	బకాయి (రూ)
మార్టూరు [13682] బ్రాంచ్. ఫోన్: 99630 01782				
1.	18/06/2025	164078863975	చిరుకొండ శ్రావ్య, భర్త: బ్రహ్మం, 2-158, మార్టూరు, ఆంధ్రప్రదేశ్-523201.	రూ.32,134
దర్శి [13641] బ్రాంచ్. ఫోన్: 98403 41541				
2.	27/07/2023	180204711479	కన్నెబోయిన బాల నాగమ్మ, భర్త: పెద వెంకటేశ్వర్లు, వెంకటాచలం పల్లి, దర్శి, ఆంధ్రప్రదేశ్-523247.	రూ.91,437
పొదిలి [13650] బ్రాంచ్. ఫోన్: 79893 14304				
3.	14/11/2023	180238258630	పొన్నపాటి ఏడుకొండలు, C/o రామిరెడ్డి, 1-46, పొదిలి మండలం, రాములవీడు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523240.	రూ.78,328

తేది: 23.09.2026, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
HLC CENTRE-64059
అన్నాబత్తిని కాంప్లెక్స్, రిలయన్స్ స్మార్ట్ పైన, ఓల్డ్ బైపాస్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
చీఫ్ మేనేజర్ - శ్రీ కె.రామారావు, మొబైల్ నెం.: 9920485331, email ID: sbi.64059@sbi.co.in
ఆస్తి తనిఖీ కొరకు : 9160551595

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

అనుబంధం IV-A నియమం 8(6) నిబంధనను నియమం 9(1)తో కలిపి చూడండి
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1)లోని నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.26-10-2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. తేది.22-12-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.24,57,468.00 ప్రస్తుతం 21.09.2026 నాటికి క్లోజర్ బ్యాలెన్స్ రూ.26,86,686.00 + తదుపరి వడ్డీ మరియు కాస్ట్స్, ఛార్జీలు, ఇతరములైన ఖర్చులు మొదలైనవి.

ఋణగ్రహీత: శ్రీ మోతె భాస్కర్, తండ్రి: సుబ్బారావు, డోర్ నం. 48-1-51/1, మరాళీ పాలెం,రాములవారి గుడి దగ్గర, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. వ్యాపార చిరునామా: ఫ్రెండ్స్ కేబుల్ నెట్‌వర్క్, శ్రీ మోతె భాస్కర్, తండ్రి: సుబ్బారావు, కె.పి. రోడ్, ఒంగోలు-523001.

స్థిరాస్తి వివరములు: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.1624/2016, తేదీ:29.02.2016 ప్రకారం, శ్రీ మోతె భాస్కర్, తండ్రి సుబ్బారావు గారికి చెందిన ఆస్తి ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ఒంగోలు మండలం, కొప్పోలు గ్రామ పంచాయతీ పరిధి, ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కొప్పోలు గ్రామం, పట్టా నం.387, సర్వే నం.562, ప్లాట్ నం.8, 8/1, డోర్ నం.3-188, ఫ్లాట్ నం.505, 4వ అంతస్తు, శ్రీ వినాయక ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో, ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియాతో కలిపి 891చ.అ. నిర్మాణ విస్తీర్ణం మరియు కార్ పార్కింగ్‌తో కూడిన ఫ్లాట్. మొత్తం 762.2/9చ.గజాల విస్తీర్ణంలో నుండి 25.40చ.గజాల అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటా. హద్దులు: తూర్పు: ఐత్తుల పేరయ్య భూమి-67అ., దక్షిణం:షేక్ నల్లా ఇమామ్‌సాహెబ్ భూమి-100 అ.,పడమర: 68.6అ.వెడల్పు, 30అ.వెడల్పు రోడ్డు & పడిగపాటి శ్రీనివాస్‌కుమార్ భూమి-73అ., ఉత్తరం: ప్లాట్ నం.7-97అ. ఫ్లాట్ నం.505 యొక్క హద్దులు: తూర్పు: కారిడార్ & ఫ్లాట్ నం.504, దక్షిణం: కారిడార్ & మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.14,26,000/- ధరావతు : రూ.1,42,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి ఇ-వేలం తేది సమయం : 26-10-2026 మ.గం.01.00 నుండి సా॥ 04:00 ల వరకు

పైన తెలిపిన ఆస్తి యొక్క తనిఖీ తేది మరియు సమయం: తేది.24-09-2026 నుండి 25-10-2026

ఇ.యం.డి. మరియు కె.వై.సి. పత్రాలు సమర్పించుటకు చివరి తేదీ & సమయం: 26-10-2026, ఉ॥ 12:00గం.లకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/ web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును చూడగలరు. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి https://baanknet.com/eauction-psb/x-login సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ PSB Alliance & M/s Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com టోల్ ఫ్రీ ఫోన్ నెం.+ 91-82912 20220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు, ఐదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమచేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తము PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారము వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయము పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి ని సాధ్యమైనంత త్వరగా జమచేసుకోవాలని సూచించటమైనది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1ఎ యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 21.09.2026, ప్రదేశం: ఒంగోలు సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

పాఠాలు అర్థమయ్యేలా.. సందేహాలు తీర్చేలా

కొండపి గ్రామీణ, గుడ్లూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు సొంతంగా ఆలోచించడం, పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడం, తిరిగి సృజనాత్మకతతో చెప్పడం వంటి లక్ష్యాల దిశగా పీఎంశ్రీ పాఠశాలలు సాగుతున్నాయి. ఇందులో భాగంగా 6-9 తరగతుల విద్యార్థులకు పాల్ (పర్సనల్ అడాప్టివ్ లెర్నింగ్) ల్యాబ్‌లు ప్రవేశపెట్టారు. ప్రతి పాఠశాలకు 30 ట్యాబ్‌లను పంపిణీ చేశారు.

❖ ఒక్కో ట్యాబ్‌ను నలుగురి నుంచి ఆరుగురు విద్యార్థులకు కేటాయిస్తారు. ప్రతి ఒక్కరికి ప్రత్యేక ఐడీ ఇస్తారు. పాఠ్యాంశం చదివినప్పుడు అందులో నుంచి కొన్ని ప్రశ్నలు వస్తాయి. వాటికి సమాధానం నమోదు చేయాలి. సరైనది కాకుంటే ట్యాబ్ నుంచి వివరణ వస్తుంది. అది విద్యార్థి అర్థం చేసుకునేలా ఉంటుంది. అనంతరం సరైన సమాధానం చెప్పడానికి వీలుంటుంది. ఉపాధ్యాయుడి పర్యవేక్షణలోనే ట్యాబ్ వినియోగించాల్సి ఉంటుంది. ఇంటికి పట్టుకెళ్లడానికి లేదు. ట్యాబ్‌లో కేవలం తెలుగు, ఆంగ్లం, గణితం పాఠ్యాంశాలు మాత్రమే వస్తాయి. ఇవి విద్యార్థి మెదడును చురుగ్గా ఉంచడంతో పాటు ఆలోచన విధానం, సృజనాత్మకత మెరుగవడానికి వీలుగా ఉంటాయి. పాఠ్యపుస్తకంలో వచ్చే అంశం వీడియో రూపంలో వస్తుంది.



కొండపి అంబేద్కర్ గురుకులంలో ట్యాబ్‌లో పాఠాలు వింటున్న విద్యార్థులు

ఉత్సాహం చూపుతున్నారు

పాల్ ల్యాబ్ విధానంలో విద్యార్థులు పాఠ్యాంశాలు చదవడానికి ఉత్సాహం చూపుతున్నారు. ఉపాధ్యాయులకూ సులువుగా ఉంటోంది. ఆరుగురు విద్యార్థులకు ఒక ట్యాబ్ కేటాయిస్తున్నాం. –రామ్మోహన్, గుడ్లూరు పీఎంశ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

విషయ పరిజ్ఞానం పెరుగుతోంది

నూతన విధానంలో విషయ పరిజ్ఞానం పెరుగుతోంది. కొత్త విషయాలు నేర్చుకుంటున్నాం. –జె.మనోజ్ఞ, ఎనిమిదో తరగతి, కొండపి అంబేద్కర్ గురుకుల పాఠశాల

సులువుగా.. వివరంగా..

ప్రశ్నలకు సంబంధించి ఎటాంటి సందేహాలు అడిగినా సమాధానాలు ఇచ్చేలా సాఫ్ట్‌వేర్ రూపొందించారు. సులువుగా, వివరంగా నేర్చుకోలుగుతున్నాం. –జి.వర్షిణి, తొమ్మిదో తరగతి, కొండపి అంబేద్కర్ గురుకుల పాఠశాల

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా హరిప్రసాద్



మాజీ మంత్రి రాఘవరావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న హరిప్రసాద్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా కనమర్లపూడి హరిప్రసాద్ నియమితులయ్యారు. ఆర్యవైశ్య మహాసభ ద్వారా ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం మాజీ మంత్రి శిద్దా రాఘవరావును కలిసి ఆయన చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. నూతన అధ్యక్షుడు హరిప్రసాద్ జిల్లాలో సంఘం అభివృద్ధికి కృషి చేయాలని శిద్దా సూచించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మహాసభ గౌరవాధ్యక్షురాలు శిద్దా లక్ష్మీపద్మావతి, సంఘం ప్రస్తుత అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు, కార్యవర్గ సభ్యుడు జలదంకి కృష్ణారావు, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పెద్దల సహకారంతో సంఘం బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హరిప్రసాద్ తెలిపారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి అవసరం

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అన్ని మండలాల్లో 'స్వచ్ఛరథం' అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జడ్పీ సీఈవో చిరంజీవి సూచించారు. మంగళవారం జిల్లాలోని ఎంపీడీవోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని పంచాయతీల్లో ఆటో ద్వారా పొడి చెత్తను సేకరించి పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చన్నారు. కార్యక్రమం అమలయ్యేలా ఎంపీడీవోలు నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్య ఉంటే తక్షణమే పరిష్కరించడం ద్వారా మరింత పురోగతి ఉంటుందన్నారు. పురోగతిలో వెనుకబడిన అయిదు మండలాలపై ప్రత్యేకంగా సమీక్షించారు. సమావేశంలో డీపీవో అనుపమ, ఉమ్మడి జిల్లాలోని డీఎల్‌డీవోలు పాల్గొన్నారు. తొలుత అమరావతి నుంచి పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ నిర్వహించిన వీక్షణ సమావేశానికి హాజరయ్యారు.

నకిలీ బంగారంతో రూ.70 లక్షలకు టోకరా ?

సంతమాగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఓ జాతీయ బ్యాంకు శాఖలో నకిలీ బంగారం తాకట్టు పెట్టి రూ.70 లక్షలు స్వాహా చేశారు. ఆ శాఖలో బంగారు నాణ్యత పరిశీలకుడు దీనికి పాల్పడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. నిందితుడు తనకు తెలిసిన వారి ద్వారా నకిలీ బంగారాన్ని బ్యాంకు శాఖలో రుణం కోసం తనాఖా పెట్టించాడు. ఆ నకిలీ బంగారాన్ని అసలైనదిగా ఆయన బ్యాంకు అధికారులను నమ్మించారు. తదనంతరం నకిలీ బంగారం ద్వారా పొందిన రూ.70 లక్షల రుణాన్ని కాజేశాడు. ఇటీవల బ్యాంకు విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలో ఈ దందా వెలుగు చూసినట్లు సమాచారం. దీంతో అధికారులు అప్రమత్తమై బ్యాంకులో తాకట్టులో ఉన్న మొత్తం బంగారాన్ని తనిఖీ చేస్తున్నారు. నాణ్యతా పరిశీలకుడు కొంత మొత్తాన్ని బ్యాంకుకు చెల్లించి, మిగతా మొత్తం చెల్లిస్తానని చెప్పినట్లు తెలిసింది. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఖాతాదారుల్లో ఆందోళన మొదలైంది.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని నిరసన

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండు చేస్తూ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మంగమూరు రోడ్డు కూడలి వద్ద మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎల్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల ముందు ధరలు తగ్గిస్తామని చెప్పిన నాయకులు, అధికారంలోకి వచ్చాక పేదల నెత్తిన ధరలు పెంచి మోయలేని భారం మోపారని విమర్శించారు. అక్రమ నిల్వలను నియంత్రించడంతోపాటు.. అధిక ధరలను కట్టడి చేయాలని కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కట్టా వరప్రసాద్, నాయకులు ఇస్మాయిల్, దాసరి సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

కరవు మండలంగా ప్రకటించాలని వినతి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో ఖరీఫ్‌లో పంటల సాగు లేక రైతులు ఆదాయం కోల్పోయారని దీంతో నాగులుప్పలపాడును కరవు మండలంగా ప్రకటించాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు రైతు, కౌలురైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం వారు వినతి పత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీకాంత్, నాయకులు సీహెచ్ వాసు, వెంకట్రావు, రామారావు, కాకాని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పోర్టును ప్రభుత్వమే నిర్వహించాలి



మాట్లాడుతున్న నరసింగరావు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రామాయపట్నం పోర్టును ప్రభుత్వ రంగంలోనే నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.నరసింగరావు డిమాండు చేశారు. రామాయపట్నం పోర్టు ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించుకోవాలని కోరుతూ స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రకృతి వనరులు, ఖనిజ సంపద, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించే దిశగా చర్యలు వేగవంతం చేస్తోందని విమర్శించారు. ప్రజా సంఘాలు, కార్మిక, రైతు, రాజకీయ పక్షాలతో కలిసి ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ నెల 30న స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, పలు సంఘాల నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, జి.శేషయ్య, ఏవీ.పుల్లారావు, జయంతుబాబు, కె.రమాదేవి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహనకు కృషి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులైన దళిత ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, హక్కులపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ కోరారు. దళిత-గిరిజన బడ్జెట్ వాచ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంసీపీ భవన్‌లో మంగళవారం జిల్లా స్థాయి చర్చా వేదిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలకు కేటాయింపులు, నిధుల వినియోగం, పథకాల అమలు తీరు, అర్హత కలిగిన లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాల గురించి వివరించారు. రాష్ట్ర దళిత హక్కుల పోరాట కమిటీ కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ.. ఎస్సీ కాలనీల్లో తాగునీటితోపాటు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పలు సంఘాల నాయకులు చప్పిడి వెంగళరావు, సుధాకర్‌బాబు, సంపత్‌కుమార్, సుందరం, జి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

యంత్రం పడి కార్మికుడి మృతి

బల్లికురవ, న్యూస్‌టుడే: స్థానిక గ్రానైట్ గనిలో మంగళవారం ఉదయం ఓ వలస కార్మికుడు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. ఎస్సై నాగరాజు కథనం మేరకు రాజస్థాన్‌లోని నాగూర్ తాలూకా మకరానా ప్రాంతానికి చెందిన కార్మికుడు ఛోటూరామ్(35) ఓ గ్రానైట్ గనిలో యంత్ర సహాయకుడిగా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం విధుల్లో భాగంగా యంత్రాన్ని అమరుస్తున్నారు. ప్రమాదవశాత్తూ యంత్రం మీద పడటంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై నాగరాజు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

21 క్వింటాళ్లకు మాత్రమే అనుమతి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: పొగాకు రైతులు 2026-27 పంట కాలానికి 20 నుంచి 21 క్వింటాళ్లు మాత్రమే పండించాలని బోర్డు క్షేత్ర అధికారి సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం రుద్రవరం, లక్ష్మీపురం, ఎర్రగుడిపాడు, చలప్పాలెంలో పంట నియంత్రణపై పొగాకు రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . తేలికపాటి నేలల్లో 3.5 ఎకరాలు, నల్లరేగడి నేలల్లో 2.5 ఎకరాల్లో మాత్రమే సాగు చేసుకోవాలన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. అనధికార బ్యారన్‌లు నిర్మిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం మత్తులో మహిళపై అసభ్యకర ప్రవర్తన

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో స్నేహితుడి భార్యపై ఒక వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన ఒంగోలు భాగ్యనగర్‌లో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానిక 4వ లైనులో నివసించే ఒక వ్యక్తి మద్యం విందుకు తన స్నేహితుడును పిలిచాడు. అర్ధరాత్రి దాటిన దాకా ఇద్దరూ మద్యం తాగారు. తన మిత్రుడు పూర్తిగా మద్యం మత్తులోకి జారుకోగానే అతని వెంట వచ్చిన వ్యక్తి స్నేహితుడి భార్యపై అనుచితంగా ప్రవర్తించాడు. బాధితురాలు అతడి బారి నుంచి తప్పించుకొని ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు. మంగళవారం బాధితురాలు స్టేషన్‌కు వచ్చి తన ఫిర్యాదును ఉపసంహరించుకున్నట్లు ఒకటో పట్టణ సీఐ కె.వెంకటేశ్వరరావు చెప్పారు.

ఒకటిన కరవు మండలాల ప్రకటన

☛ గొడ్డలిపార్టీని గొయ్యితీసి పాతిపెట్టాల్సిందే : మంత్రి అచ్చెన్న

ఒంగోలు నగరం, కొండపిగ్రామీణం, న్యూస్‌టుడే: ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నాయని, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అన్ని జిల్లాల నుంచి కరవుపై క్షేత్రస్థాయి సమాచారం సేకరిస్తున్నామన్నారు. అక్టోబర్ ఒకటిన కరవు మండలాలు ప్రకటించి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మంగళవారం ఒంగోలులో ఆధునికీకరించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. విజయవాడ ఘటనలో బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గొడ్డలి పార్టీని మామూలుగా వదిలేయకూడదని, గొయ్యితీసి నిలువుగా పాతిపెట్టాలని మంత్రి మండిపడ్డారు. కొండపి మండలం పెద్దకండ్లగుంటలో తెదేపా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీరామారావు, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గొడ్డలిపార్టీ అధ్యక్షుడు.. రాజకీయ ముసుగులో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు.

సొసైటీల్లో దోపిడీకి పాల్పడిన వైకాపా..

ఒంగోలులో రూ.1.50 కోట్ల వ్యయంతో ఇటీవల ఆధునికీకరించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా 50 ఏళ్ల బ్యాంకు సేవల లోగోను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా హయాంలో సొసైటీలకు ఎన్నికలు జరపకుండా త్రీమెన్ కమిటీలను నియమించి దోచుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అక్రమాలు అరికట్టడానికి కంప్యూటరైజేషన్ విధానం తీసుకొచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బుచ్చయ్యచౌదరి, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పీడీసీసీబీ ఛైర్మన్ డాక్టర్ కె.సీతారామయ్య, జేసీ కల్పనాకుమారి, గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.



ఆధునికీకరించిన పీడీసీసీబీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో మంత్రి స్వామి, ఎమ్మెల్యేలు బుచ్చయ్యచౌదరి, జనార్దన్ తదితరులు

మండల ప్రత్యేకాధికారుల నియామకానికి కసరత్తు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 23తో ఎంపీపీల పదవీకాలం పూర్తి కానున్న నేపథ్యంలో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మండల ప్రత్యేకాధికారుల నియామకానికి జడ్పీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రకాశం జిల్లాలో 27, మార్కాపురం జిల్లాలో 21 మండలాలు ఉన్నాయి. ఈ నెల 24 నుంచి మండలాల్లో ప్రత్యేకాధికారుల పాలన అమల్లోకి రానుంది. దీంతో జిల్లా అధికారులను మండలాల వారీగా నియమిస్తారు. సదరు జాబితాకు బుధవారం సాయంత్రంలోపు కలెక్టర్ ఆమోదముద్ర వేయనున్నారు. మండల పరిషత్తు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆ స్థానంలో కొనసాగనున్నారు. ఆ సమయంలో ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు. 24న జడ్పీ ఛైర్‌పర్సన్ పదవీకాలం పూర్తి కానున్న నేపథ్యంలో కలెక్టర్ పి.రాజాబాబు 25న జడ్పీ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

సౌర విద్యుత్తు అందేలా చర్యలు తీసుకోవాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా నిర్దేశిత లక్ష్యం మేర వినియోగదారుల ఇళ్లపై సౌర పలకలు ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు ఆదేశించారు. స్థానిక రామనగర్‌లోని విద్యుత్తు భవన్‌లో మంగళవారం జిల్లాలోని ఈఈ, డీఈలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడకం ఉన్న ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు సోలార్ విద్యుత్తు ప్రయోజనం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హత కలిగిన కుటుంబాల నుంచి అదనపు దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ లేకుండా నిర్దేశిత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈఈలు హరిబాబు, మస్తాన్‌రావు, వీరయ్య, పి.శ్రీనివాసులు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

1,007 పొగాకు బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలో మంగళవారం నిర్వహించిన పొగాకు వేలంలో వివిధ కారణాలతో వ్యాపారులు 1,007 బేళ్లను తిరస్కరించారు. ఎస్‌బీఎస్ రీజియన్‌లోని కేంద్రాలకు రైతులు మొత్తం 5,166 బేళ్లు తీసుకురాగా... వీటిలో 501; ఎస్ఎల్ఎస్ పరిధిలో 3,728 రాగా... 506 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఆయా కేంద్రాల్లో కిలో అత్యధిక ధర రూ.250; అత్యల్ప ధర రూ.110 చొప్పున లభించింది.

విద్యుదాఘాతంతో యువకుడికి తీవ్ర గాయాలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని తెల్లబాడులో వెంకటేష్ అనే యువకుడు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చీమకుర్తి మండలం ఇలపావులూరుకు చెందిన అతడు మరో వ్యక్తితో కలిసి ప్రైవేట్‌గా విద్యుత్ పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తుంటాడు. తెల్లబాడులో పనుల నిమిత్తం స్తంభం ఎక్కగా.. విద్యుత్ సరఫరా కావడంతో కింద పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు.

సమాన పనికి సమాన వేతనమివ్వాలని వినతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ ఏపీ విద్యుత్తు కాంట్రాక్ట్ వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఏపీ ట్రాన్స్‌కో ఎస్ఈ రాజగోపాల్ నాయుడుకు వినతి పత్రం అందజేశారు. సంస్థలో కార్మికుల విలీనంతోపాటు, ఇతర దీర్ఘకాలిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నాగరాజు, బాలాజీరావు, వి.కిరణ్‌కుమార్, విష్ణువర్ధన్, ఎస్.వెంకటరావు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 130, రిటైల్ లైవ్ - 157, చికెన్ విత్ స్కిన్ - 243, చికెన్ స్కిన్‌లెస్- 275

వైద్యం కోసం వెళ్లిన వివాహితపై అత్యాచారయత్నం

లింగసముద్రం: వైద్యం కోసం వెళ్లిన ఓ వివాహితపై ఆర్ఎంపీ అత్యాచారానికి యత్నించిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి కథనం మేరకు.. గ్రామానికి చెందిన వివాహిత(25)కి సోమవారం ఉదయం నీరసంగా ఉండటంతో భర్తతో కలిసి చికిత్స నిమిత్తం స్థానిక ఆర్ఎంపీ నజీర్ వద్దకు వెళ్లారు. పరీక్షించిన అతడు బీపీ ఉందని, బయటకు వెళ్లి ఔషధాలు తీసుకురావాలని మహిళ భర్తకు సూచించాడు. అనంతరం ఆమెకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి స్పృహ కోల్పోయే చేసి, అత్యాచారం చేసేందుకు యత్నించగా.. మెలకువరావడంతో ప్రతిఘటించింది. ఆ సమయంలో జరిగిన విషయాన్ని బయటకు చెబితే చంపుతానని ఆర్ఎంపీ బెదిరించాడు. ఇంటికి వెళ్లాక భర్త, కుటుంబ సభ్యులకు విషయం చెప్పిన మహిళ.. ఘటనపై లింగసముద్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు నిందితుడు నజీర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

అంబులెన్సే మృత్యువైంది..

❖ ద్విచక్ర వాహనాన్ని వెనుకనుంచి ఢీకొనడంతో ఇద్దరి దుర్మరణం

న్యూస్‌టుడే, త్రిపురాంతకం: వరుసకు మామా అల్లుళ్లయిన ఇద్దరూ వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. సరదాగా మాట్లాడుకుంటూ సాగాల్సిన వారి ప్రయాణం బయలుదేరిన కాసేపటికే అంబులెన్స్ రూపంలో మృత్యువు పాలైంది. వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో దానిపైనున్న వీరిద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఈ విషాద సంఘటన త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి, గొల్లపల్లి మధ్య 544డి జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం చోటు చేసుకుంది.

❖ **వరుసకు మామా అల్లుళ్లు**

పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని సోమేపల్లికి చెందిన నార్నెపాటి కోటేశ్వరరావు (48), పల్లెపోగు ప్రసాద్ (30) వరుసకు మామా అల్లుళ్లు. వీరు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఇద్దరూ వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై మార్కాపురం బయలుదేరారు. వీరు మండలంలోని వెల్లంపల్లి, గొల్లపల్లి మధ్య వంతెన సమీపంలోకి రాగానే శ్రీశైలం వెళ్తున్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన అంబులెన్స్ వీరిని వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రసాద్, కోటేశ్వరరావు తీవ్ర గాయాలతో సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. విషయం తెలుసుకున్న స్థానిక సీఐ అస్సాన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



కోటేశ్వరరావు



ప్రసాద్

❖ **పెళ్లి చేసుకోవాల్సిన వ్యక్తి..**

ప్రమాద విషయాన్ని తెలుసుకున్న బంధువులు, సోమేపల్లి గ్రామస్థులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రసాద్‌కు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని స్థానికులు తెలిపారు. 'పెళ్లి చేసుకోవాల్సి వాడు మృత్యువాత పడ్డాడంటూ' ప్రసాద్ కుటుంబ సభ్యులు బోరున విలపించారు. కోటేశ్వరరావుకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఒకే గ్రామంలో ఇద్దరి మృతితో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును.(స్పాట్ క్యాష్). ✆ 83338 33368

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph. 81422 92071.

TO LET

COMMERCIAL

చీరాలపట్టణంలోని ముఖ్య ప్రాంతంలో బాపూజీ హాస్పిటల్ (ప్రస్తుతం ATNR హాస్పిటల్) అద్దెకు ఇవ్వబడును. అన్నివసతుల తోకూడిన విశాలమైన భవనం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌కు అనువైనది. MGCక్లాత్‌మార్కెట్ ప్రక్కన, ముంతావారిసెంటర్, చీరాల.✆ 9618460006

REAL ESTATE

PLOT FOR SALE

దసరా ఆఫర్. ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ పొదిలి రైల్వేస్టేషన్ & రోడ్డుకు దగ్గరలో 100 గ॥, రూ. 1,90,000/- ప్లాట్ కొన్నవారికి 1 EV స్కూటీ, స్పాట్ రిజిస్ట్రేషన్, లిమిటెడ్‌ఆఫర్ 7396929808.

JOBS

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, రెసిడెన్షియల్ బ్యాచ్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనం, వసతి కల్పించబడును. విద్యార్హతలు: ఇంటర్ & డిగ్రీ వయస్సు: 23 నుండి 45 సం.ల మధ్య ఉండవలెను. సంప్రదించగలరు. 9248733307.

FACULTY/ TEACHERS

దొనకొండ ప్రముఖ పాఠశాలలో 8,9&10th తరగతులకు ఇంగ్లీషు టీచర్ కావలెను. జీ॥ 40 వేలు+ భోజనం+ వసతి ✆: 9346202785, 8125072833

ఈనాడు క్లాసిఫైడ్స్ — అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపు లు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు.. B/W 5 లైన్ల ప్రకటన రూ. 275/- మాత్రమే

వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.